
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.0
కనిష్ఠం 24.8

ANDHRAJYOTHY



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.10 (294.8385)	5,61,884	5,81,919
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.40 (4.04)	8,050.35	5,734.34
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.814	5,92,610	5,69,340

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



ఎన్నికల సందడి షురూ

- రిజర్వేషన్ల జాబితాతో పోటీకి ఆశావహుల సన్నాహాలు
- జడ్పీ చైర్మన్ మొదలు వార్డుమెంబర్ వరకు 8,783 స్థానాలకు ఎన్నికలు

నల్లగొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థలకు నవంబరులో పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్ మొదలు వార్డు సభ్యుల వరకు మొత్తం 8,783 పదవులు భర్తీకానున్నాయి. అందులో 3,881 మంది మహిళలకు రిజర్వేషన్‌తో అవకాశం దక్కగా, జనరల్ స్థానాల్లోనూ మరికొందరు మహిళలు గెలిచే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. పోటీచేయాలనుకునే స్థానంలో రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన నాయకులు సన్నాహాలు చేస్తుంటే, అనుకూలంగా రానివారు పోటీఛాన్స్ కోల్పోయి నైరాశ్యంలో ఉన్నారు. వార్డుల రిజర్వేషన్లు, గ్రామపంచాయతీ సర్పంచ్‌ల రిజర్వేషన్లపై అధికారులు వాస్తవికతను మరచి అంకెల విన్యాసం చేశారని, తద్వారా ఓటర్లే లేని వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వడంతో ఆ స్థానాలకు పోటీ లేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. మహిళలకు సగం సీట్లు కేటాయించాల్సి ఉండగా, 2018 రిజర్వేషన్‌కు రొటేషన్ అవలంబించాల్సి రావడంతో ఈ దఫా 50శాతం కంటే కొంచెం తక్కువ సీట్లే దక్కాయి. 2018లో మహిళలకు ఇచ్చిన సీట్లను ఈసారి ఓపెన్ కేటగిరీకి ఇవ్వడంతో ఈ పరిస్థితి తలెత్తింది. షెడ్యూల్ విడుదలవడంతో సర్వత్రా ఇదే చర్చ సాగుతోంది.

రిజర్వేషన్లపై బీసీ, ఎస్సీ వర్గాల ఆందోళన

రిజర్వేషన్ల కేటాయింపుల్లో కొన్నిచోట్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని వీటిని తిరిగి పరిశీలించాలని ఎస్సీ, బీసీ వర్గాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా తండాలు, చిన్న పంచాయతీల్లో ఓటర్లేలేని సామాజికవర్గాలకు రిజర్వేషన్లు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దామరచర్ల మండలంలో ఏడు తండాలు, అడవిదేవులపల్లిలో ఒక తండా, మాడుగులపల్లి మండలంలో ఒక పంచాయతీలో ఓటర్లే లేని వర్గాలకు సర్పంచ్ పదవులు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అడవిదేవులపల్లి మండలంలో ఎస్సీ వర్గాలకు ఒక్క సర్పంచ్ పదవి కేటాయించకపోవడాన్ని పరిశీలించాలని నాయకులు కోరుతున్నారు. దామరచర్లలో బీసీ ఓటర్లేలేని తండాలో ఆ వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో రిజర్వేషన్ల వివరాలు ఇలా..

కేటగిరీ	ఎస్టీ		ఎస్సీ		బీసీ		జనరల్		మొత్తం	మొత్తం	మొత్తం
	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	
జడ్పీ చైర్మన్	1	-	-	-	-	-	-	-	1	-	1
సర్పంచ్	87	105	69	84	147	163	97	117	400	469	869
వార్డు సభ్యులు	675	758	518	763	1,177	1,461	929	1,213	3,299	4,195	7,494
జడ్పీటీసీలు	2	3	3	3	7	7	4	4	16	17	33
ఎంపీపీలు	2	3	3	3	7	7	4	4	16	17	33
ఎంపీటీసీలు	22	33	24	37	65	79	39	54	150	203	353
మొత్తం	789	902	617	890	1,403	1,717	1,073	1,392	3,881	4,901	8,783

తప్పులు దొర్లకుండా ఎన్నికలు నిర్వహించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి తప్పులు దొర్లకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన ఎన్నికల శిక్షణలో ఆమె మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. పీవో హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో పూర్తి వెలుగు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ సామగ్రిపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల విధులు కేటాయించని ఉద్యోగుల పూర్తి డాటాను తక్షణమే సమర్పించాలని డీఈవో, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పొరపాట్లకు తావివ్వవద్దని అన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు విధులకు సంబంధించిన చెక్ లిస్టును రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు 20శాతం ఉద్యోగులను రిజర్వులో ఉంచాలన్నారు. నామినేషన్ల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకంపై దృష్టిసారించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో వెంకయ్య, పాల్గొన్నారు.

ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హులే!

మోత్కూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు పోటీకి అర్హులా? కాదా? అనే చర్చ సాగుతోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల ఉన్నవారు పోటీకి అనర్హులనే నిబంధన ఉంది. 1995 తర్వాత ఈ నిబంధన అమలులోకి వచ్చింది. ఈ నిబంధన ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే పోటీకి అనర్హులు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నిబంధనను తొలగిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. గత ఏడాది డిసెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన వచ్చినా, ఆమోదించలేదు. పంచాయతీ రాజ్ చట్టంలోని రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు పిల్లల నిబంధన ఉన్న సెక్షన్ 21(3)ను మాత్రం సవరించలేదు. 1994 తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు పోటీకి అనర్హులనే నిబంధనను యథాతథంగా ఉంచింది. దీంతో ఈ సారి కూడా సర్పంచ్, వార్డు సభ్యుడు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఈ నిబంధనే అమలుకానుంది. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తేసినా తెలంగాణలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది.

ప్రతీ ఆయుధానికి శక్తి ఉంటుంది

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



ఆయుధ పూజల్లో పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్ దంపతులు

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతీ ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వ దినోత్సవం అందరికీ సుఖసంతోషాలను కలిగించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయ దశమి అందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలన్నారు. అనంతరం ఎంటీ విభాగం వద్ద వాహన పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ రాము, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్‌ఐలు సంతోష్, సూరపు నాయుడు, శ్రీను, హరిబాబు, ఆర్ఎస్ఐలు కల్యాణ్‌రాజ్, రాజీవ్, అఖిల్, సాయిరాం, సంతోష్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులందరిపై ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో కనకదుర్గ నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వరాలిచ్చే అమ్మవారిని నిబద్ధతతో కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. పలు కాలనీల్లో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ, ఎడ్ల రమేష్, రమేష్‌నాయక్, పాల్గొన్నారు.

మిర్యాలగూడలోనే టైప్ పరీక్షలు నిర్వహించాలి

వేనేపల్లి పాండురంగారావు



మిర్యాలగూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడలోనే టైప్ నైపుణ్యతా పరీక్షలు నిర్వహించాలని మట్టిమనుషుల వేదిక వ్యవస్థాపక కన్వీనర్ వేనేపల్లి పాండురంగారావు అన్నారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ, 50 ఏళ్లుగా మిర్యాలగూడలోనే పేద, మధ్యతరగతి విద్యార్థులు టైప్ నైపుణ్య పరీక్షలు రాసేవారని అన్నారు. ప్రస్తుతం పరీక్షా కేంద్రాన్ని 50కి.మీ దూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి మార్చడం ద్వారా పేద అభ్యర్థులకు ఇబ్బందులు కల్పించడమేనని అన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలు, స్వార్థ రాజకీయ నేతల విధానాలతో మిర్యాలగూడ క్రమంగా ప్రాముఖ్యాన్ని కోల్పోతోందని అన్నారు. గతంలో లోక్‌సభ స్థానంగా ఉన్న మిర్యాలగూడ దాన్ని కోల్పోయిందన్నారు. జిల్లా హోదా దక్కకుండా పోయిందన్నారు. కొన్ని ప్రభుత్వశాఖల ముఖ్య విభాగాల కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణంలో 10 టైప్ ఇనిస్టిట్యూట్లు ఉన్నాయని, పరీక్షలను జిల్లా కేంద్రానికి మార్చితే 15కిలోల బరువున్న టైప్ యంత్రాన్ని తీసుకెళ్లి హాజరవడం ఇబ్బందికర విషయమన్నారు. పేద పిల్లల వ్యయభారాన్ని, వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని స్థానికంగానే టైప్ నైపుణ్యతా పరీక్షలు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జడ నవీన్, బూరుగు శ్రవణ్, ఉన్నారు.

సీసీఐ పత్తి కొనుగోళ్లు ఎప్పటినుంచో?

- నేటికీ పూర్తికాని టెండర్ల ప్రక్రియ
- అక్టోబరు మూడోవారం తరువాతే ప్రారంభమయ్యే అవకాశాలు
- కొన్ని చోట్ల ప్రారంభమైన పత్తి దిగుబడి
- కొనుగోళ్ల ఆలస్యంతో దళారులకే విక్రయిస్తున్న రైతులు



నల్లగొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. జూన్, జూలైలో వర్షాలు లేక ఆగస్టులో కురిసిన వర్షాలకు రైతులు 5.68లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. అయితే ఆలస్యంగా సాగు, సెప్టెంబరులో అడపాదడపా కురిసిన వర్షాలతో పత్తి చేలకు తెగుళ్లు సోకాయి. పత్తి ఎకరానికి 10 నుంచి 12క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కానీ, ప్రస్తుతం జిల్లాలో చీడపీడల కారణంగా దిగుబడులు గణనీయంగా తగ్గే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని చోట్ల పత్తితీత ప్రారంభమైంది. అయితే నేటికీ సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలుపై స్పష్టత లేదు.

ఈ సీజన్‌లో జిల్లాలో 5,68,778 ఎకరాల్లో రైతులు పత్తి సాగుచేశారు. ప్రస్తుతం కాయ నుంచి పత్తి పింజలు వచ్చే దశలో ఉంది. ఈ నేపథ్యంలో వర్షాల కారణంగా పత్తి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. దీనికితోడు పత్తికి తెగుళ్లు ఆశించడంతో దిగుబడులపై ప్రభావం పడింది. జిల్లాలో 57,23,951 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేయగా, అందులో కనీసం 50శాతం కూడా వచ్చేలా కనిపించడం లేదు.

మూడో వారం తరువాతే..

సీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్టోబరు మూడో వారం తరువాతే కొనుగోళ్లు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే సీసీఐ వాదన మరోలా ఉంది. ఈ సీజన్‌లో పత్తి కొనుగోళ్ల కోసం రెండుసార్లు టెండర్లు పిలిచినా జిల్లాలోని 24 జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు ఈ టెండర్లలో పాల్గొనలేదనేది సీసీఐ వాదన. గతంలో అమలు చేసిన విధానాన్నే ఈసారి కూడా కొనసాగించాలని కాటన్ మిల్లర్లతో పాటు ట్రేడర్ల సంక్షేమ సంఘం కోరుతుంది. ఎల్-1, ఎల్-2 అలాట్‌మెంట్‌లు, రికవరీ శాతం, జోన్‌ల వారీగా శాతం, స్లాట్ బుకింగ్, ఏరియా మ్యాపింగ్ వంటి అంశాలపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు సమాచారం. పత్తి రైతులకు మద్దతు ధర కనీసం

మిగతా 8వ పేజీలో...

24 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం మార్కెటింగ్ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కొన్నేళ్లుగా ఈ విధానం కొనసాగుతుండగా, సీసీఐ మాత్రం ప్రతీసారి ఆలస్యంగానే రంగంలోకి దిగుతోంది. దేవరకొండ పరిధిలో ఐదు జిన్నింగ్ మిల్లులు ఉండగా, నల్లగొండలో రెండు, నకిరేకల్ పరిధిలో మూడు, చిట్యాలలో రెండు, చండూరు పరిధిలో నాలుగు, మాల్ వెంకటేశ్వర్‌నగర్ పరిధిలో ఏడు జిన్నింగ్ మిల్లులు, శాలిగౌరారంలో ఒక జిన్నింగ్ మిల్లు ఉంది. అయితే ఈసారి కొనుగోళ్ల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు ఇంకా జరగలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 1 నుంచే పత్తి కొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అయితే ఇప్పట్లో కొనుగోళ్ల ప్రక్రియ జరిగేలా కానరావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ఇప్పటి వరకు కేంద్ర నుంచి స్పందన రాలేదు.

ప్రజా సహకారంతోనే అభివృద్ధి,సంక్షేమం

సేవే జీవిత లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన తాను ప్రజా సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి- సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకం మరింత బలపడేలా 365 రోజులు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉన్నతాధికారుల సహకారంతో దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

- మిర్యాలగూడ



సీఎం రేవంత్‌రెడ్డికి రూ.2కోట్ల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, కుటుంబసభ్యులు

సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంతో పాటు నియోజకవర్గ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని శాఖ ల అధికారులతో చ ర్చించి ప్రతీ బుధవారం సబ్‌కలెక్ట ర్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఫిర్యాదు లు సంబంధిత అధికారుల కు పంపివారం పదిరోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలుచేపడుతున్నట్లు తెలిపారు.

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ జాతికి అంకితం

థర్మల్‌పవర్‌ప్రాజెక్టు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు 140 మందికి డిప్యూటీ సీఎం ద్వారా ఉద్యోగ నియామకపత్రాలు అందజేసి వారి తొమ్మిదేళ్ల కలను సాకారం చేశారు. రూ.235 కోట్లతో నామ్ హైవే నుంచి థర్మల్ స్టేషన్ వరకు నాలుగు లేన్ల రోడ్డును మంజూరు చేయించినట్లు తెలిపారు.

రైతు సంక్షేమానికి రూ. 2 కోట్ల విరాళం

పెద్ద కుమారుడి వివాహం సందర్భంగా రిసెప్షన్‌ను రద్దు చేసుకుని సుమారు లక్ష మంది నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి రూ.2కోట్ల చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. దేశం మనకేమి ఇచ్చిందని కాదు, దేశానికి మనం ఏమిచ్చామన్నదే ముఖ్యమన్నారు. తమ కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని సీఎం అభినందించారని అన్నారు.

నిరుపేదలకు సంక్షేమ పథకాలు

పదేళ్లుగా రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న 90,365 మంది నిరుపేదలకు రేషన్‌కార్డులను మంజూరుచేశామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 1.33కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 69,604 మంది గృహాలకు గృహజ్యోతి కింద ఉచితంగా 200యూనిట్ల విద్యుత్, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3.30 కోట్ల చెక్కులను అందజేశామన్నారు. ఎల్‌వోసీ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.28కోట్ల విలువగల వైద్యం అందజేసినట్లు చెప్పారు. రైతుబీమా పథకంలో భాగంగా రూ.5.55 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాలుగుసబ్‌స్టేషన్ల మంజూరు. 15 ఏళ్ల తరువాత మునిసిపల్ కార్మికులకు కాస్మోటిక్స్ కిట్‌లు అందజేశామన్నారు. బైపాస్‌పై జంక్షన్ల వద్ద రోడ్డు ప్రమాదాలతో మరణాలు సంభవిస్తున్నాయని, దీన్ని నివారించేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి సహకారంతో ఫ్లైఓవర్స్ అండర్‌పాస్‌లకు రూ.180కోట్లు మంజూరు కాగా, దసరా నుంచి పనులు ప్రారంభమవుతాయన్నారు.

శాండ్ బజార్‌తో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బాసట

నేను-నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని నిరుపేదలకు ప్రభుత్వం తొలివిడతలో మంజూరుచేసిన 3,500,ఒంటరి మహిళ, దివ్యాంగులకు 1,500, మొత్తం 5,000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో చేయూత అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరత లేకుండా చూసేందుకు పట్టణంలో చింతపల్లి బైపాస్ వద్ద డంపును ఏర్పాటు చేసి చౌకగా ఇసుకను పేదలకు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. మార్కెట్ ధర కంటే తక్కువగా పేదల ఇళ్లకు సిమెంట్ బస్తాలు సరఫరా చేయాలని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకునేలా చేశామన్నారు. యువకులు, పట్టణ ప్రజలు ముందుకు వచ్చి పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కోసం పాటుపడేలా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.

అభివృద్ధికి బాటలు



డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నుంచి నియామక పత్రం అందుకుంటున్న వైటీపీఎస్ నిర్వాసితురాలు

రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు, రూ.74కోట్లతో అవంతీపురం-యాద్గార్‌పల్లి మీదుగా శెట్టిపాలెం నాలుగు లేన్ల బీటీ రోడ్డు మంజూరు, రూ.15.50కోట్లతో సాగర్ హైవే నుంచి టీక్యా తండా మీదుగా దిలాల్‌పూర్ వరకు డబులేన్ బీటీ రోడ్డు మంజూరైందన్నారు. రూ.2.74కోట్లతో వైటీపీఎస్, కపూర్ తండా, మోదుగుకుంట తండాలకు జీపీ బిల్డింగ్, హెల్త్ సెంటర్, లైబ్రరీ, ఫర్టిలైజర్ షాపు, వెటర్నరీ కేంద్రాల నిర్మాణలకు నిధులు మంజూరు చేయించానన్నారు. రూ.9 కోట్లతో ఎస్టీ నివాసాలకు రోడ్డు కనెక్టివిటీ, కొత్తగూడెం-మిట్టుగూడెం, పెద్దతండా-కొత్తపేటకు బీటీ రోడ్ల మంజూరు, రూ.19కోట్లతో తాళ్లవీర్పగూడెం, వీర్లపాలెం గ్రామాల్లో డబుల్‌లేన్ సిసి రోడ్లు, అడవిదేవులపల్లి వరకు రోడ్డు వెడల్పునకు నిధుల మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 5కోట్ల 28 లక్షలు, డిఎంఎఫ్ ద్వారా రూ. 55 లక్షలు, సిఆర్ఆర్ ఎస్‌సిపి 12 కోట్ల 30 లక్షలు, సిఆర్ఆర్ ద్వారా 15 కోట్లు, ఎంఆర్ఆర్ ద్వారా 14 కోట్ల 98 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాలల నిధులు రూ. 4కోట్లను మంజూరు చేయించినట్లు చెప్పారు.



సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో చండీయాగంలో పాల్గొన్న భక్తులు

దుర్గాదేవిగా అమ్మవారు..

దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. త్రిశూలధారిగా అమ్మవారిని, పుష్పాలతో మండపాలను ప్రత్యేకంగా అలంకరించారు. పలు మండపాల్లో చండీహోమాలు నిర్వహించారు.



నల్లగొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురంలో దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



యాదగిరిగుట్ట కొండపై శివాలయంలో అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ



యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీరాంతడాక్ భక్తభజన మండలి మండపంలో అమ్మవారికి దీపోత్సవం



వలిగొండలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

వేర్వేరు చోట్ల విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

● మృతుల్లో ఒకరు రైతు, మరొకరు వ్యవసాయ కూలీ

పెన్‌పహాడ్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో మంగళవారం ఒకే రోజు ఇద్దరు వ్యక్తులు వేర్వేరు చోట విద్యుదాఘాతంతో మృతి చెందారు. అందులో ఒకరు రైతు కాగా, మరొకరు వ్యవసాయ కూలి. ఎస్‌ఐ గోపికృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలం అనాజీపురం గ్రామంలో గడ్డి కోయటానికి వెళ్లిన రైతు కొడవలికి విద్యుత్‌వైరు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన రైతు దూబని లక్ష్మయ్య(39) తనకున్న కొద్దిపాటి పొలాన్ని సాగు చేస్తూ జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం తన పొలంలోని వరం(కట్ట)పై ఉన్న గడ్డిని కోస్తున్నాడు. ఈ క్రమంలో రాములు విద్యుత్ మోటార్‌కు సంబంధించిన విద్యుత్ తీగ లక్ష్మయ్య గడ్డి కోస్తున్న కొడవలికి తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మయ్యకు భార్య భవానీ, ఎనిమిది సంవత్సరాల లోపు కూమారుడు ఉన్నారు. భవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోపికృష్ణ చెప్పారు. మరో ఘటనలో వ్యవసాయ కూలీ మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మండలంలోని చీదెళ్ల గ్రామంలో విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి చెందాడు. గ్రామానికి చెందిన సురిబి సైదులు(47) చేపలను ఆరబెడుతున్న సమయంలో దండెం తీగకు సమీపంలోని విద్యుత్ వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురై స్పృహ కోల్పోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సైదులకు భార్య వెంకమ్మ, ఇద్దరు కుమారులు మధు, అనిల్ ఉన్నారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పెన్‌పహాడ్ ఎస్‌ఐ గోపికృష్ణ తెలిపారు.



సురభి సైదులు, దూబని లక్ష్మయ్య(ఫైల్‌ఫొటో)

జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం

కెమికల్ ట్యాంకర్ బోల్తా.. వాహనాలు ధ్వంసం



చౌటుప్పల్‌లో ధ్వంసమైన లారీ ట్యాంకర్, తుఫాన్ వాహనం

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. కెమికల్ ట్యాంకర్ అదుపుతప్పి రెండు వాహనాలపై బోల్తా కొట్టింది. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కెమికల్ ట్యాంకర్ బయలుదేరింది. చౌటుప్పల్ బస్టాండ్ వద్దకు రాగానే ట్యాంకర్ ఆదుపుతప్పి సర్వీసు రోడ్డులో నిలిపిఉంచిన రెండు వాహనాలపై పల్టీకొట్టింది. ఈ సంఘటనలో రెండు కార్లు ధ్వంసం కాగా, ట్యాంకర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో వాహనాల వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సీఐ మన్మథకుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

కుంగుతున్న మినీట్యాంక్ బండ్

మోత్కూరు, సెప్టెంబరు (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు పెద్దచెరువు మినీ ట్యాంకు బండ్ కట్ట కుంగినచోట ఈ నెల 27, 28 తేదీల్లో తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఈ నెల 29వ తేదీకి మరమ్మతులు చేసిన కట్ట మళ్లీ పగుళ్లపట్టింది. మంగళవారం(ఈ నెల 30)నాటికి పగుళ్లపట్టిన చోట మరింత లోతుకు వెళ్లింది. మంగళవారం నీటి పారుదల శాఖ ఏఈ అఖిల్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దసరా పండుగ తర్వాత చెరువులోంచి నీరు తీసి మరమ్మతులు చేపడతామన్నారు. మోత్కూరు మీదుగా తిరుమలగిరి, తొర్రూరు, సూర్యాపేట, అడ్డగూడూరు ప్రాంతాలకు వెళ్లడానికి ఇదే ప్రధానరహదారి కావడంతో ప్రయాణికులు, వాహనదారులు వారం రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. కుంగిన చోట పక్కన పటిష్టంగా ఉన్నరోడ్డు పైనుంచి ద్విచక్రవాహనాలు, కారులాంటి వాహనాలు వెళ్తున్నారు. భారీ వాహనాలను అనుమతించకుండా దారి మళ్లించారు. రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ రాత్రివేళ ఎవరైనా తెలియక అక్కడి నుంచి వెళ్లి ఏదైనా ప్రమాదానికి గురవుతారేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



మోత్కూరులో మంగళవారం నాటికి మరింత కుంగిన మినీ ట్యాంకుబండ్ కట్ట

అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దు

సూర్యాపేట క్రైం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నర్సింహ అన్నారు. సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో రికవరీ చేసిన రూ.28లక్షలకు సంబంధించిన బ్యాంకు కాపీలను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనవసరమైన లింకులు అనుసరించి పెట్టుబడులు పెట్టవద్దన్నారు. సైబర్ మోసానికి గురైన గంటలోపే ఫిర్యాదు చేస్తే డబ్బును రికవరీ చేసే అవకాశముందన్నారు. ఇటీవల సిమెంట్ లారీలు ట్రాన్స్‌పోర్టు చేసే వ్యక్తికి బిజినెస్ ఆఫర్ ఉందని మెసేజ్ వచ్చింది. అది ఓపెన్ చూసిన అతడిని సైబర్ మోసగాళ్లు నకిలీ అకౌంట్ సృష్టించి అందులో డబ్బు జమవుతున్నట్లు నమ్మించారు. మొదట రూ.1000 పెట్టుబడి పెట్టగా లాభం చూపించారు. అనంతరం రూ.50 వేలను పెట్టుబడి పెడితే నీ డబ్బులు తీసుకోవచ్చని ఆశ చూపించారు. ఇలా పలు మార్లు బాధితుడు బంగారం తాకట్టు పెట్టి సుమారు రూ.37లక్షలు పెట్టుబడి పెట్టినట్లు వివరించారు. అనంతరం సంస్థ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని గుర్తించి వెంటనే సైబర్‌సెల్ సెక్యూరిటీ టోల్‌ఫ్రీ నెంబరు 1930కు ఫోన్ చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌టీ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సైబర్‌క్రైం సిబ్బంది సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించి వినియోగదారుడి ఖాతా నుంచి బదిలీ అయిన నగదులో రూ.26.42లక్షలను నిలుపుదల చేయించారు.అనంతరం పోగొట్టుకున్న డబ్బు మహారాష్ట్రకు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా, పశ్చిమబెంగాల్‌కు చెందిన బంధన్ బ్యాంక్‌కు చెందిన వినియోగదారుల ఖాతాలకు బదిలీ అయినట్లు గుర్తించారు. వెంటనే సంబంధిత డబ్బును కోర్టు ఆదేశాల ద్వారా తిరిగి బాధితుడికి ఇప్పించారు. మరో కేసులో ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన బాధితుడు వాట్సాప్ గ్రూప్‌లో బిజినెస్ ఏపీకే ఫైల్ రాగా ఓపెన్ చేసి ఆశకు పోయి రూ.51వేలను పోగొట్టుకున్నట్లు తెలిపారు. బాధితుడు మోసపోయినట్లు గ్రహించి టోల్‌ఫ్రీ నెంబరు 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ పోలీసులు దర్యాప్తు చేసి తిరిగి అతడి డబ్బును అందించామన్నారు. సైబర్ మోసగాళ్ల చేతిలో పోయిన డబ్బును తిరిగి రాబట్టి అందజేసినందుకు బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది మహేష్, రాజేష్, మహేష్ చారి, సైదులు, నాగయ్య ఉన్నారు.



డబ్బుకు సంబంధించి బ్యాంకు కాపీలను అందజేస్తున్న ఎస్పీ నర్సింహ

సూర్యాపేటలో అరకోటి చోరీ

● ఆలస్యంగా వెలుగులోకి

● 45 తులాల బంగారం, ఐదు లక్షల నగదు అపహరణ

సూర్యాపేట క్రైం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో ఒంటరిగా నివసించే వృద్ధురాలి నివాసంలో భారీ చోరీ జరిగింది. సుమారు అర కోటి విలువైన బంగారు ఆభరణాలు, నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటలోని క్రిష్ణానగర్‌లో నివాసముంటున్న బొబ్బ సువర్చలాదేవి ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఆమె కుమారులు నారాయణ మూర్తి, నాగేంద్రప్రసాద్, ప్రభాకర్ వ్యాపారరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. అయితే వయస్సు పైబడడంతో ఇంటి పనుల కోసం ఓ మహిళను పనికి పెట్టుకుంది. కాగా ఆగస్టు 5న బ్యాంకు లాకర్లలో ఉన్న ఆమె 50 తులాల బంగారు బిస్కట్లు, ఐదు తులాల బంగారు ఆభరణాలను బ్యాంకు నుంచి తెచ్చి వాటిని బాధితురాలు సూర్యాపేటలోని తన ఇంట్లోని బీరువాలో భద్రపరిచింది. ఇటీవల అందులో నుంచి 10 తులాల బంగారు బిస్కట్‌ను తీసి సూర్యాపేటలోని ఓ నగల దుకాణంలో విక్రయించగా రూ.10 లక్షలు వచ్చాయి. వాటిని కూడా బీరువాలో భద్రపరిచింది. కాగా ఇటీవల బీరువాలో నుంచి 40 తులాల బంగారు బిస్కెట్లు, ఐదు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.5 లక్షల నగదును బ్యాంకులో భద్రపరిచేందుకు బీరువా నుంచి బయటకు తీసి ఒక సంచిలో వేసింది. బ్యాంకుకు వెళ్లేందుకు ఇంట్లో పని చేసే మహిళ ఒక ఆటోను పిలిచింది. ఆ సమయంలో వృద్ధురాలిని ఆటోలో ఎక్కించేందుకు ఇంటి పైఅంతస్తులో అద్దెకు ఉండే మహిళను పిలిచారు. ఇద్దరు కలిసి ఆటోలో ఎక్కించే ప్రయత్నం చేయగా బాధితురాలు ఒక్కసారిగా కిందపడిపోయింది. దీంతో మరోరోజు బ్యాంక్‌కు వెళ్దామని చెప్పి ఆటోను పంపించారు. అనంత రం ఆమె వద్ద ఉన్న బంగారు నగలు, నగదుతో కూడిన సంచిని ఇంట్లోని మరో బీరువాలో భద్రపరిచింది. అయితే దసరా పండుగ సమీపిస్తున్న సందర్భంగా సూర్యాపేటకు వచ్చిన బాధితురాలి కుమారుడు తల్లిని బంగారు బిస్కెట్లు, ఆభరణాల గురించి అడగ్గా బీరువాలో భద్రపరిచానని చెప్పింది. దీంతో బీరువాను తెరిచి చూడగా అందులో ఆభరణాలు, నగదుతో కూడిన సంచి కనిపించలేదు. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇంట్లో పని చేసే మహిళను అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు.



ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు, వృద్ధురాలు సువర్చలాదేవి

తాళం వేసి ఉన్న రెండిళ్లలో...

ఆత్మకూరు(ఎం), సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్‌హెచ్‌వో హనుమంతు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పారుపల్లి గ్రామానికి చెందిన బద్దిపడిగ నరేందర్‌రెడ్డికి ఆరోగ్యం బాగా లేక ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌కు వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఇంటికి ఎదురుగా ఉన్న లగ్గాని చిన్న అయోధ్య కూడా ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో కుమారుడి వద్ద ఉంటున్నాడు. సోమవారం రాత్రి దొంగలు రెండు ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. మంగళవారం తెల్లవారుజామున నరేందర్‌రెడ్డి ఇంటి తలుపులు తీసి ఉండటంతో అతడి సోదరుడు రవీందర్‌రెడ్డి వెళ్లి చూడగా ఇంట్లో సామాగ్రి చిందరవందరగా పడిఉండటంతో గమనించి అన్నకు సమాచారం అందించారు. బాధితులు ఇళ్లకు చేరుకుని పరిశీలించారు. నరేందర్‌రెడ్డి ఇంట్లో 3 తులాల బంగారు గొలుసులు, 25 తులాల రెండు జతల వెండిపట్టీలు, రూ.49,700ల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్లు నరేందర్‌రెడ్డి భార్య నవనీత తెలిపారు. అలాగే అమోధ్య ఇంట్లో రూ.45వేల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. స్థానిక ఎస్‌హెచ్‌వో హనుమంతు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇరువురు బాధితులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

మోత్కూరులో ఒకే రోజు మూడు ఇళ్లలో ..

మోత్కూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలకేంద్రంలో దసరా పండుగ సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊళ్లకు వెళ్లిన వారి ఇళ్లను లక్ష్యంగా చేసుకుని సోమవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఒకే ఆవరణలో ఉన్న ఇళ్లలో అద్దెకు ఉంటున్న ఉపాధ్యాయుడు గడగోజు సైదాచారి కుటంబం ఇంటి తాళం వేసి బతుకమ్మ, దసరా పండుగలకు నకిరేకల్ వెళ్లారు. ప్రైవేటు ఉద్యోగి పులిగిల్ల యాదగిరి కుటుంబం ఇంటికి తాళం వేసి బాజకుంటకు వెళ్లింది. సోమవారం రాత్రి దొంగలు ఆ రెండు ఇళ్ల తాళాలు విరగొట్టి లోనికి వెళ్లి చోరీకి పాల్పడ్డారు. సైదాచారి ఇంటిలో బీరువా పగులగొట్టి 17.5 గ్రాముల బంగారు ఆభరణాలు, యాదగిరి ఇంటిలో రూ.3వేలు నగదు ఎత్తుకెళ్లారు. అదే ఆవరణలో మరొక ఇళ్లు ఉండగా చప్పుడుకు వారు లేచి బయటకు రాకుండా దొంగలు ఆ ఇంటి తలుపులకు బయట గడియ పెట్టారు. అక్కడికి సమీపంలోనే ఉన్న అజయ్ ఇంటి తాళం విరగొట్టి లోనికి వెళ్లారు. అజయ్ పక్క గదిలోనే నిద్రించినప్పటికీ అతడికి చప్పుడు వినబడలేదన్నాడు. అయితే ఏమీ పోలేదని చెప్పాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు మేరకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ సతీస్ సంఘటనా స్థలాలకు వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.



చిందరవందరగా సామాగ్రి

వరికోత యంత్రంలో పడి

కొండచిలువ మృతి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వరికోత యంత్రంలో పడి కొండచిలువ మృతి చెందింది.ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రహీంఖాన్‌పేట గ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి పొలాన్ని శ్రీను అనే రైతు కౌలుకు చేస్తున్నాడు. మంగళవారం యంత్రంతో వరి కోస్తున్న క్రమంలో అప్పటికే చేనులో ఉన్న కొండ చిలువ యంత్రంలో చిక్కుకుని చనిపోయింది. గమనించిన డ్రైవరు వరి కోత యంత్రాన్ని ఆపి బయటకు తీశాడు.

సెల్‌ఫోన్ దొంగ రిమాండ్

మోత్కూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు ఆర్టీసీ బస్టాండులో సెల్‌ఫోన్లు చోరీచేసే దొంగను పట్టుకున్నారు. పోలీస్‌ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సెల్‌ఫోన్ దొంగతనానికి పాల్పడుతున్న రంగనాథ్ అనే వ్యక్తిని బస్టాండ్‌లో పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామన్నారు. నిందితుడిది కర్నూలు జిల్లా డోన్ ప్రాంతమన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



ఇంద్రియాలలో యువకుల ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఏఎస్‌ఐ శంకర్ అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్థానిక క్రాంతి యువజన సంఘం సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు చింతల రామకృష్ణ, క్రాంతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏపీలో మేడారం వాసి మృతి



నాగూర్ మీరా(ఫైల్)

పి.గన్నవరం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి చెందాడు. నేరేడుచర్ల మండలం బక్కాయిగుడెం శివారు మేడారం గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌మీరా(45) కొన్నాళ్లుగా పీ.గన్నవరం శివారు డీఎస్‌పాలెంలో ఉంటున్నాడు. దుకాణాల్లో, ఇంటింటికి తిరిగి సాంబ్రాణి పొగ వేసి దిష్టి నిమ్మకాయలు కట్టి జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సైకిల్‌పై కే.ఏనుగుపల్లి ఏటిగట్టు సెంటర్ నుంచి వెళ్తోన్న క్రమంలో రాజోలు వైపు నుంచి వస్తున్న సిమెంట్ లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో నాగూర్‌మీరా అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య భాషా ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బి.శివకృష్ణ తెలిపారు.

పండుగకు వెళ్తుండగా విషాదం

● రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

● భార్యా పిల్లలకు గాయాలు

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లల చౌటుప్పల్ మండలం దామెర శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యా, పిల్లలకు గాయాలయ్యాయి. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మహంకాళి సురేష్(40) ద్విచక్రవాహనంపై భార్య కవిత, పిల్లలు గౌతమ్, యశ్వంత్‌లతో కలిసి దసరా పండుగకు అత్తగారి ఊరైన సంస్థాన్‌నారాయణపురం మండలం లింగావారిగూడెంకు బయలుదేరాడు. అతివేగంతో కారు ఎదురుగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో అదుపు తప్పి పల్టీ కొట్టింది. తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రులను అంబులెన్స్‌లో అసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో సురేష్ మృతి చెందగా, తీవ్ర గాయాలైన భార్యా, పిల్లలను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



సురేష్(ఫైల్‌ఫొటో)

చికిత్స పొందుతూ వ్యక్తి

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ వ్యక్తి మృతి చెందాడు. సీఐ మన్మథకుమార్ తెలిపిన ప్రకారం చింతలగూడెం గ్రామానికి చెందిన శేరి శ్రీనివాస్‌రెడ్డి ద్విచక్రవాహనంపై తూప్రాన్‌పేటకు వెళ్లి రోడ్డు దాటుతున్నాడు. అదేసమయంలో కారు అతివేగంతో ఢీకొట్టింది. తీవ్రగాయాలైన శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

డివైడర్‌ను కారు ఢీకొని ఒకరు మృతి

నేరేడుచర్ల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో కారు డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేట మండలం ధర్మవరపాడు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ నిమ్మతోట తనూజ్ కుమార్(27) గరిడేపల్లిలో ఫొటో ఈవెంట్ గురించి మాట్లాడడం కోసం సోమవారం రాత్రి 11 గంటలు సమయంలో ఏపీ05ఎఫ్ఏ0299 నెంబరు గల కారులో అతడి స్నేహితులైన షేక్ నహీం, మూసిబోయిన నరహరి, తేము లోకేష్‌లు కలసి గరిడేపల్లికి వచ్చి మాట్లాడుకున్నారు. తాగునీటి కోసం నేరేడుచర్లకు మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఓ టీస్టాల్ వద్దకు వచ్చారు. అప్పుడే దుకాణం తీస్తుండడంతో లోకేష్‌ను టీస్టాల్ వద్ద ఉండమని చెప్పి యూటర్న్ వద్ద కారు తిప్పుకుని వస్తానంటూ వెళ్లారు. యూటర్న్ కోసం మిర్యాలగూడ వైపు వెళ్లి హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద రాగానే అతివేగంగా నడపడంతో అదుపు తప్పి కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రమాదంలో తనూజ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. కారులోని నహీం, నరహరిలకు తీవ్రగాయాలు కాగా చికిత్సనిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తనూజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్‌కు తరలించారు. తనూజ్ సోదరుడు తరుణ్‌గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కేతేపల్లిలో...

కేతేపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గుర్తుతెలియని మహిళ మంగళవారం మృతి చెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో జరిగింది. ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల మేరకు భిక్షాటన చేసుకుని జీవించే మహిళ స్థానిక హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి వెంట కాలినడకన వెళ్తోంది. సోమవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న హైవేఅంబులెన్స్ సిబ్బంది మహిళను చికిత్సనిమిత్తం నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రురాలి ఆరోగ్యం విషమించి మంగళవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ సతీష్ వివరించారు. మృతదేహాన్ని నకిరేకల్ ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని సదరు మహిళను ఎవరైనా గుర్తిస్తే 8712670146, 8712670180నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చిన్నబోతున్న చిత్రకళ

బొమ్మను గీసి ప్రాణం పోసేవాడు చిత్రకారుడు.. ఇతిహాసపు చిత్రాలైనా..ప్రకృతి రమణీయతైనా.. మానవులు.. జంతువులు..పశుపక్ష్యాదులు..విపత్తుల నుంచి నేటి ఎన్నికల రాజకీయాల దాకా ఏ చిత్రాలైనా కళాకారుల కుంచె నుంచి జాలువారేవి. చిత్రకారులకు కూడా జీవనోపాధి లభించేంది. చిత్రకారులను ఆర్టిస్టులుగా పిలుస్తున్నాం. సాంకేతిక పరిజ్ఞానం పెరిగేసరికి చిత్రాన్ని కంప్యూటర్‌లో క్షణాల్లో గీసేస్తున్నారు. దీంతో చిత్రకళ చిన్నబోతున్నది. చిత్రకారులకు పని దొరకడం కష్టంగా మారింది. దీంతో వారి జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయి.



- ఆర్టిస్టులకేదీ ఆదరణ?
- బొమ్మను గీసి..ప్రాణం పోసే నైపుణ్యం
- గతమెంతో ఘనకీర్తి ఆ కళాకారులది
- ఫ్లెక్సీల రాకతో జీవితాలు కుదేలు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న చిత్రకారులు

(ఆంధ్రజ్యోతి-చండూరు)

'రవిగాంచని చోటు కవిగాంచున్' అనేది నానుడి. చిత్రకారులు కూడా కవుల్లా ఆలోచించే వారే. చిత్రకళకు వన్నె తగ్గలేదు. కానీ బొమ్మనుగీసే కళాకారుడికి మాత్రం పూట గడవడంలేదు. సాంకేతికత పెరుగుతున్నా కొద్దీ సంప్రదాయ చిత్రకారులకు ఆదరణ తగ్గుతోంది. నల్లగొండ జిల్లాలో చిత్రకారుల సంఖ్య నేడు వేళ్ల మీద లెక్కపెట్టుకునే పరిస్థితి వచ్చింది. ప్రజలందరూ చిత్రకళను ఆదరించి కాపాడాలని చిత్రకారులు వేడుకుంటున్నారు.

ఫ్లెక్సీల రాకతో కుదేలు

టెక్నాలజీ మరింత పెరగడంతో ఆర్టిస్టులకు ఆదరణ తగ్గింది. గతంలో రంగుల ప్రపంచాన్ని శాసించిన చిత్రకారుల బతుకుపై ఫ్లెక్సీలు ప్రభావం చూపిస్తున్నాయి. రంగులనే నమ్ముకున్న చిత్రకారుల జీవితాలు కనుమరుగవుతున్నాయి. చిత్రకారులు గంటలో వేసే చిత్రాలు సెకన్లలో కంప్యూటర్ నుంచి బయటకు వస్తుండడంతో వారి రంగుల ప్రపంచానికి తెరపడిపోయింది.

గతంలో కలిసికట్టుగా ఉండేవారు

గతంలో ఆర్టిస్టులు కలిసికట్టుగా ఉండేవారు. ప్రస్తుతం ఎవరి దారి వారు చూసుకున్నారు. ఎక్కడైనా బొమ్మలు వేసే పని కోసం వెతుక్కుంటున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు ఫ్లెక్సీ, రేడియం స్టిక్కరింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకోగా, లేనివాళ్ల కుంచెనే నమ్ముకుని కాలం వెల్లదీస్తున్నారు. మరికొందరు వ్యవసాయ పనుల్లో కూలీలుగా, ఇతర వృత్తులను ఎంచుకుని జీవనం సాగిస్తున్నారు.

కుంచె కనుమరుగు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 600మంది కుటంబాలు ఉండగా, ప్రస్తుతం వారి జీవితాలు దుర్భరంగా మారాయి. అంతరించిపోతున్న చేతి వృత్తుల వారికి ఉపాధి కల్పించినా ఆ పనిని నేర్చుకునే వారు కరువయ్యారు. నేటి పోటీ ప్రపంచంలో నిలబడిన కళాకారులు కేవలం 200మంది మాత్రమే మిగిలారు. కెమికల్ ఫ్లెక్సీలు వద్దనుకునేవారు, పర్యావరణ పరిరక్షణను కాపాడేవారు రంగులతో పనులు చేయించుకుంటున్నారు.

పర్యావరణానికి హాని కలిగించే రంగులు

రంగులతో అందాలను సృష్టించిన ఆర్టిస్టు కళ చెదిరిపోయింది. పర్యావణానికి హాని కలిగించే సిరమిక్స్ ఫ్లెక్సీ రంగుల సమాజంలో చెలామణి అవుతుతోంది. కంప్యూటర్ పరిజ్ఞానం పెరిగి ఆర్టిస్టుల స్థానంలో ఫ్లెక్సీ యంత్రాలు ఆవిర్భవించాయి. గంటలో గీసే చిత్రాన్ని సెకండ్లలో కంప్యూటర్ నుంచి ప్రింట్ బయటకు రావడంతో రంగుల ప్రపంచానికి తెరపడిపోతుంది. చిన్ననాటి నుండి చిత్రకళనే నమ్ముకుని వృద్ధాప్య దశకు చేరుకున్న వాళ్లు ఇళ్ల వద్ద తలుపులకు రంగులు వేస్తూ బతుకీడుస్తున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకున్న చిత్రకారులు మాత్రమే పోటీ ప్రపంచంలో తాము సైతం అంటూ రాళ్ల పై పేర్లు చెక్కుతూ బతికేస్తున్నారు.

40 ఏళ్లుగా ఈ వృత్తిలోనే..

నేను 40ఏళ్లుగా ఈ వృత్తిలో కొనసాగుతున్నా. వృత్తినే నమ్ముకుని బతుకీడుతున్న చిత్రకారులకు ప్రభుత్వాలు షరతులు లేకుండా వడ్డీ లేని రుణాలు ఇచ్చి, ఉపాధి కల్పించాలి. పూట గడవక కుటుంబాలు రోడ్డునపడి, మద్యానికి బానిసై మనోవేదనకు గురై చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారాలను గ్రామీణ చిత్రకారులకే ప్రాధాన్యం ఇవ్వాలి. కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఇచ్చి తమ పొట్టగొట్టొద్దు. తాము గీసే చిత్రాలను ప్రజలు ఆదరించాలి. -ప్రతాప్, ఆర్టిస్ట్

కుటుంబ పోషణ భారంగా మారింది



నేను 20ఏళ్లుగా చిత్రాలు గీస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాకు ముగ్గురు ఆడ పిల్లలు, భార్య ఉంది. ఉపాధి లేకపోవడంతో, కుటుంబం గడవక మానసిక క్షోభకు గురై పక్షవాతం వచ్చింది. ప్రతీనెలా మందులు వాడాలి.ఆర్థిక స్థోమత లేకపోవడంతో అప్పులు అయ్యాయి. రెక్కాడితే డొక్కాడని నాకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

-మందుగుల శ్రీనివాస్, చిత్రకారుడు

కళకు ప్రాణం పోశాం



30ఏళ్లుగా బొమ్మ గీయని రోజే లేదు. ఇప్పుడు కంప్యూటర్ యుగం వచ్చే సరికి గ్రాఫిక్స్ చిత్రాలు తెరపైకి వచ్చేశాయి. దీంతో ఎన్నో రకాల బొమ్మలను ఫ్లెక్సీల ద్వారా వేయించుకుని ఉపయోగించుకుంటున్నారు. అది వారి ప్రతిభ కాదు. కుంచెతో వేసిన కళాకారుడి ప్రతిభనే గొప్పది. సమయం ఎక్కువ తీసుకున్నప్పటికీ కళా నైపుణ్యం చూడాలి. ప్రతీ ఒక్కరి బొమ్మను అచ్చుగుద్దినట్టు వేయగలుగుతాం. మేము చేతి వృత్తిని మానుకోలేక ఈ రంగంలోనే ఉంటున్నాం. ఇప్పటికీ అద్దె ఇంట్లో జీవిస్తున్నాం. ప్రభుత్వం ఆదుకోవాలి.

-వనం రాజు, ఆర్టిస్టు

రాళ్లపై పేర్లు చెక్కడం నేర్చుకున్నా



మొదట్లో చిత్రలు గోసేవాడిని. బొమ్మలు గీయడం ఆదరణ తగ్గాక రాళ్లపై పేర్లు, ఫోటోలు చెక్కడం, రేడియం స్టిక్కరింగ్ నేర్చుకున్నా. పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడం చాలా కష్టంగా ఉంది. అయినా ఏదో ఒక పనిని చూసుకుని జీవనం సాగిస్తున్నా. రంగుల బొమ్మలకు, కెమికల్స్‌తో వేసిన (ఫ్లెక్సీ) వాటికి చాలా తేడా ఉంటాయి. అది అందరూ గమనిస్తే చాలు.

- యెన్న సైదిరెడ్డి, చిత్ర కళాకారుడు

తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో వ్యాసరచన, కవితలు, పాటల పోటీలు

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నవంబరులో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రకు సంబంధించిన వివిధ అంశాలపై పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుసాహితీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి ఎండీ హసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రచయిత, గ్రంథాలయ ఉద్యమకారులు, సాహితీవేత్త వట్టికోట ఆళ్వారుస్వామి జయంతి సందర్భంగా సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా వ్యాసరచన, కవితలు, పాటల పోటీలు, కవి సమ్మేళనం నిర్వహించనున్నామని తెలిపారు. వ్యాసరచన, కవితలు, పాటల పోటీ అంశాల్లో ఇంటర్ నుంచి పీజీ విద్యార్థుల వరకు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వ్యాసాలు, కవితలు పంపించడానికి ఈ నెల 20వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. వివరాలకు 9848228004, 9542806804 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ క్రీడాకారుడికి అభినందన



వెంకటసాయిని సన్మానిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి) : యూరప్ ఖండంలోని ఆస్ట్రియా దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్ ఫుట్‌బాల్ క్యాంపునకు నల్లగొండ జిల్లా ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన రాచూరి వెంకటసాయి ఎంపికయ్యారు. దీంతో ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.పి.ఫాల్గుణ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డిని కలిశారు. కేంద్ర మంత్రి వెంకటసాయిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫుట్ బాల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. అలాగే ఫాల్గుణను, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబును కూడా శాలువాలో సత్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామకృష్ణ, అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పగిళ్ల రమేష్, రాచూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐఆర్ ఫలితాల్లో వెలిమినేడు యువతి ప్రతిభ



చిట్యాలరూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యూజీసీ సీఎస్ఐఆర్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడుకు చెందిన యువతి ప్రతిభ చూపారు. గ్రామానికి అరూరి యశశ్చంద్రిక రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకును సాధించారు. ఈఏడాది జూన్‌లో నిర్వహించిన సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలో యశశ్చంద్రిక సత్తాచాటి పీహెచ్‌డీ చేరేందుకు అర్హతను సాధించింది. అంతేకాకుండా ఉస్మానియా యూనివర్సిటీ (పీహెచ్‌డీ) ప్రవేశ పరీక్షలో (బయోకెమిస్ట్రీ విభాగం) 10వ ర్యాంకును సాధించి అర్హతను పొందారు. త్వరలో ఓయూలో పీహెచ్‌డీ లో ప్రవేశ పొందనున్నట్లు ఆమె తెలిపారు యశశ్చంద్రిక ప్రభుత్వ ఉపాధ్యాయులైన తల్లిదండ్రులు అరూరి జానయ్య, సంధ్య, సోదరి యశశ్చందనతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం



గారెకుంటపాలెంలో విహారెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు

మాడ్గులపల్లి, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం గారెకుంటపాలెం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి కుమార్తె విహారెడ్డి అండర్-16 బాస్కెట్‌బాల్‌లో భారత జట్టు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. మంగళవారం ఆమె గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్థులు విహారెడ్డిని సన్మానించారు. మారుమూల గ్రామం గారెకుంటపాలెం నుంచి దేశం తరుపున ఆడి బాస్కెట్‌బాల్‌లో ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రత్నమాల, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శన



బుద్ధవనంలో సీసీఎఫ్ సునీల్ హిరావత్ కుటుంబ సభ్యులు

నాగార్జునసాగర్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న బుద్ధవనాన్ని మంగళవారం అమ్రాబాద్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సునీల్ హిరావత్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలో జాతక వనం, చరిత వనం, ధ్యాన వనం, స్తూపవనాలను తిలకించారు. అనంతరం మహాస్తూపం అంతర్భాగంలో ఉన్న ధ్యాన మందిరాన్ని సందర్శించి కాసేపు ధ్యానం చేశారు. ఆయనకు ఈవో రవిచంద్ర, ఎస్టేట్ మేనేజర్ శాసనలు బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు. అనంతరం జలాశయంలో లాంచీలో జాలీ ట్రిప్పు లో తిరిగారు. ఆ తర్వాత సాగర్ ప్రధాన డ్యాం, గ్యాలరీలను తిలకించారు. ఆయనతో పాటు ఒడిశాకు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి విశ్వనాథ్ నీల్ అన్వార్ ఉన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఎఫ్‌డీవో సంగీత, ఎఫ్ఎస్‌వో రమేష్, రవీందర్ ఉన్నారు.

'దామరచర్ల ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి'



సాయిసిద్దుతో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక బృందం సభ్యులు

దామరచర్ల, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన దామరచర్ల ఎస్ఐ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని మానవహక్కుల వేదిక బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతయ్య అధికారులను కోరారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని కొత్తపేట తండాలో మంగళవారం గిరిజన యువకుడు ధనావత్ సాయిసిద్ధును పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. చిన్న ఘర్షణపై ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా సాయిసిద్ధును పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి విపరీతంగా కొట్టారని, యువకుడు నడవలేని స్థితిలో ఉన్నాడని అన్నారు. బృందంలో రాష్ట్ర కార్యదర్శి టి.హరికృష్ణ, సభ్యులు రోహిత్, దిలీప్‌కుమార్, వెంకటనారాయణ, దశరథ, గురవయ్య, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ తదితరులు ఉన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న జీడయ్య యాదవ్

దామరచర్ల, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా మండల అధికారులు అన్యాయం చేస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కంకణ బద్ధులై ఉంటే దామరచర్ల మండల అధికారులు మాత్రం బీసీ రిజర్వేషన్లలో పారదర్శకత పాటించకుండా బీసీలకు అన్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా అందులో వంద శాతం ఎస్టీ జనాభా మేరకు నాలుగు గ్రామపంచాయతీలు కేటాయించగా మిగిలిన 31 గ్రామపంచాయతీల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ప్రకారం సుమారు 13 నుంచి 14 గ్రామపంచాయతీలు బీసీలకు కేటాయించాలని కాని బీసీలకు 11 గ్రామపంచాయతీలు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. కేటాయించిన 11 గ్రామపంచాయతీల్లో బాండావత్‌తండా, మాన్‌తండా, జైత్రాంతండా, గోన్యాతండా, తూర్పుతండా, బాలాజీనగర్‌తండా, నూనావత్ తండాలలో బీసీ ఓటర్లు లేకపోవడంతో ఏడు గ్రామపంచాయతీల్లో బీసీలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మండలంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అధికారులు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని, సీఎస్, ఎస్ఈసీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎర్రమాద కుమార్, పిల్లి రమేష్, జానపాటి సతీష్, భైరం శ్రీను, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

కేతేపల్లి, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గుముఖం పడుతోంది. సోమవారం సాయంత్రానికి 9,152.18క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో మంగళవారం సాయంత్రానికి మరింత తగ్గి 8,050.35క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయి చేరడంతో ప్రాజెక్టు 2, 3, 8, 10 నంబరు క్రస్టుగేట్లను 2అడుగుల మేర ఎత్తి 5, 147.44క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.40అడుగులు(4.04టీఎంసీలు)గా ఉంది.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగాలని భూదాన్‌పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.సురేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో మండలంలోని జలాల్‌పూర్, గజేంద్రనగర్ కాలనీలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం మంగళవారం ముగిసింది. సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వి.జ్యోతి, సాయివర్ధన్, స్థానిక నాయకులు పాలకూర్ల ఆగయ్యగౌడ్, పాల్గొన్నారు.

ఆంజనేయుడికి వైభవంగా నాగవల్లీ దళార్చన



క్షేత్రపాలకుడికి హారతి సమర్పిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు వైభవంగా నిర్వహించారు. అలాగే లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 65,54,277లకు గాను ఖర్చులు సంబంధించి రూ. 55,62156 ఆదాయం సమకూరినట్లు ఇంచార్జీ ఈవో గుగులోత్ రవినాయక్ తెలిపారు.

దుర్గాదేవిగా అమ్మవారు

దేవస్థానం శివాలయంలో తొమ్మిది రోజులుగా దేవీ శరన్నవ రాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో మంగళవారం తొమ్మిదో రోజు దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాతఃకాల పూజ, అర్చనలు, పారాయణాలు, శ్రీదేవి మూల మంత్ర జపంతో పాటు ఉదయం 11:30 గంటల వరకు దుర్గాష్టమి సందర్భంగా చండీ హోమం, మధ్యాహ్నం శ్రీదేవి చతుషష్టి ఉపచార పూజ, నీరాజన మంత్ర పుష్పాలు తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి నవావరణ పూజ, చతుషష్టి ఉపచార పూజ, సహస్రనామార్చనలు, సువాసిని పూజల మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వినియోగం చేశారు. వేడుకల్లో అధికారులు, అర్చకులు, పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

రైతుల కుటుంబాల్లో వెల్లివిరిసిన ఆనందం

● గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ




రావుల జనార్దన్ రెడ్డి , వేణు

కట్టంగూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారెగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నల్లకుంటబోలు గ్రామానికి చెందిన రావుల జనార్ధన్‌రెడ్డి నాలుగు ప్రభుత్వ కొలువులు సాధించి ఆదర్శంగా నిలిచారు. గ్రూప్ 2 ఫలితాలో మునిసిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. జనార్ధన్ రెడ్డి మొదట 2019లో పంచాయతీ కార్యదర్శిగా, 2025లో గ్రూప్-4 ఎంపికై నల్లగొండలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రస్తుత జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అంతటితో ఆగకుండా 2025లో గ్రూప్-3 108 ర్యాంకు పొందగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి కాలేదు. 2025లో గ్రూప్-2 పరీక్ష రాసి ర్యాంకు పొంది మునిసిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యాడు. ఇతనిది వ్యవసాయ కుటుంబం. జనార్ధన్ రెడ్డిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా వేణు....

మండలంలోని మునుకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కలాయిగూడెం చెందిన వెల్మకంటి వేణు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (జీడీఏ)లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. వేణు ప్రస్తుతం చండూరు మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్నారు. అయినా పట్టువీడక పరీక్షలకు సిద్ధమవ్వడంతో గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. ఇతనిది వ్యవసాయ కుటుంబం తల్లి జయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.

ఏఎస్ఐ కుమారులకు గ్రూప్-2 ఉద్యోగాలు



అఖిల్

సూర్యాపేట(కలెక్టరేట్) : సూర్యాపేట పట్టణంలోని అంజనాపురి కాలనీకి చెందిన ఏఎస్ఐ పల్లా జానకీరాములు-చంద్రకళ దంపతుల కుమారుడు అఖిల్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిగా నియామకమయ్యాడు. అఖిల్ ఇంటర్ హైదరాబాద్‌లోని నారాయణ జూనియర్ కళాశాల, బీటెక్‌ను కొండగట్టులోని జేఎన్‌టీయూలో పూర్తి చేశాడు. తల్లిదండ్రుల సహకారంతో ఇంటి వద్దనే ఉంటూ గ్రూప్-2కు స్వతహాగా సిద్ధమయ్యాడు. అఖిల్ తండ్రి జానకిరాములు ప్రస్తుతం ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. అఖిల్ గ్రూప్-2లో ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీ వాసులు అభినందించారు.

కోదాడ రూరల్ ఏఎస్ఐ కుమారుడికి



క్రాంతి కుమార్‌తో తండ్రి మల్లయ్య

కోదాడ రూరల్ : కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లయ్య పెద్ద కుమారుడు పొనుగోటి క్రాంతికుమార్ గ్రూప్-2 ఉద్యోగం సాధించాడు. టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. దీంతో ఆయనను మంగళవారం రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి, సిబ్బంది అభినందించి, సన్మానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

● మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం దామరచర్ల, వేములపల్లి మండలాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పక్షాన పోటీ చేసే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, విజయం కోసం కష్టపడి పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరకోగలమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై, పాలనపై అన్నివర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. పదేళ్లలో ఏనాడూ లేని విధంగా రైతులు రోజుల తరబడి క్యూలో నిల్చున్నప్పటికీ ఒక్క యూరియా బస్తా దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, అన్నబీమోజు నాగార్జునాచారి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండీ.యూసూఫ్, హతీరాం నాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్రమల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్‌గౌడ్, మేగ్యానాయక్, సైదులు పాల్గొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం

శాలిగౌరారం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో ఎంపికైన ఉత్తమ బతుకమ్మల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుజిలాల్ శేఖర్‌బాబు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, కోశాధికారి గుండు పరమేష్, క్లబ్ జోన్ చైర్మన్ శ్రీనివాసులు, ఎర్ర శంభులింగారెడ్డి, దేవరశెట్టి శ్రీనివాస్, డెంకల సత్యనారాయణ, చామల మహేందర్‌రెడ్డి, దునక వెంకన్న, రాంమూర్తి పాల్గొన్నారు.

మాంసం దుకాణాలకు నోటీసులు

చండూరు, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 2వ తేదీన మాంసం, మద్యం దుకాణాలు మూసివేయాలని మునిసిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం మునిసిపల్ కమిషనర్ మునిసిపల్ కమిషనర్ మల్లేశం ఆధ్వర్యంలో పట్టణంలోని పలు చికెన్ దుకాణాలకు నోటీసులు అందజేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు.

అవగాహన పెంచుకోవాలి



తిప్పర్తి: సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఎన్నికల అధికారి శేషయ్య

తిప్పర్తి, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల శిక్షణ అధికారి, సిబ్బందికి మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత, పోలింగ్ చేసే పద్ధతి, పోలింగ్ రోజు మాక్ పోలింగ్, ఏజెంట్, రిలీవ్ ఏజెంట్‌ల నియమ నిబంధనలు తెలిపారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, ఎంఈవో నర్సింహ్మానాయక్, శ్రీనివాస్, ఏవో సన్నిరాజు, ఏపీఎం హరి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో సాధారణ ఎన్నికల కోసం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ఉదావత్ లచ్చిరాం, బాల్ది రజనీకాంత్ ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ మున్నయ్య, ఎంపీవో రవికుమార్, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, డీఎల్పీవో శంకర్‌నాయక్ పాల్గొన్నారు.


నల్లగొండ జిల్లాకేంద్రంలోని రాక్‌హిల్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద వివిధ రూపాల్లో ఆకట్టుకున్న చిన్నారులు

దుర్గాదేవిగా అమ్మవారు



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడు రోజులనుంచి అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజు అమ్మవారు దర్గాదేవిగా దర్శనమిచ్చారు. భవాని మాతలు, భవాని స్వాములు అమ్మవారిని భజనలతో, సామూహిక నామస్మరణలతో తరింపజేశారు. దీంతో దేవాలయాలు, అమ్మవారి మండపాలు భక్తులతో మార్మోగాయి. భాగంగా మంగళవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో, మండపాల్లో అమ్మవారిని అర్చక స్వాములు మందార పూలు, ఎరుపు వస్త్రంతో అలంకరించి, గారెలు, పులిహోర, నిమ్మరసం నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు.


నల్లగొండలో చిన్నారుల ప్రదర్శన


నార్కట్‌పల్లిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


కనగల్‌లో హోమంలో పాల్గొన్న భక్తులు


కట్టంగూర్ : పూజలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం


నల్లగొండ : వీటీకాలనీలో పూజల్లో పాల్గొన్న యువకులు

సీసీఐ పత్తి కొనుగోళ్లు ఎప్పటినుంచో?

(5వ పేజీ తరువాయి)

క్వింటాకు రూ.8,110 చొప్పున ఇస్తే రైతులకు కొంత మేర ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్ ధర క్వింటాళకు రూ.1,410 తక్కువగా ఉంది. పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలంటే సీసీఐతో పాటు మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. తేమశాతం, తూకం, ధరల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి. అందుకు అధికారులు, ఏఎంసీలు నిరంతరం పర్యవేక్షించేందుకు కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా రైతులు ఫిర్యాదు చేసేందుకు త్వరలో ట్రోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో తేనున్నారు. సీసీఐ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు రోజువారీగా క్రయవిక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్‌లో కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీసీఐ ఇప్పట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించే అవకాశం లేకపోవడంతో రైతులు ఇప్పటికే పత్తిని దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

ఈ నెల 21వ తేదీ తర్వాతే పత్తి కొనుగోళ్లు

జిల్లాలో పత్తి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నాం. అక్టోబరు 21వ తేదీ తర్వాతే పత్తి కొనుగోళ్లు జరిగే అవకాశాలు ఉన్నాయి. పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టడంతో పాటు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఆయా మిల్లుల్లో సీసీఐ కొనుగోళ్లను చేపట్టనుంది. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వరంగ సంస్థలకు పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలి.

● ఛాయదేవి, ఏడీఎం

5.68లక్షల ఎకరాల్లో పత్తిసాగు

వానాకాలం సీజన్‌లో జిల్లాలో 5,68,778 ఎకరాల్లో రైతులు పత్తి సాగుచేశారు. 57,23,951 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా వేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీ రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయనుంది. దీని దృష్ట్యా రైతులు ప్రభుత్వరంగం సంస్థలకు పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలి.

● పి. శ్రవణ్‌కుమార్, జేడీఏ

పరిషత్ ఎన్నికల మొదటివిడత (పోలింగ్‌తేదీ- 23.10.2025)

డివిజన్	జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం	పోలింగ్ స్టేషన్లు	లోకేషన్లు
నల్లగొండ	చిట్యాల	12	17,760	17975	0	35,735	60	12
నల్లగొండ	కనగల్లు	12	18313	18579	0	36892	67	33
నల్లగొండ	కట్టంగూరు	13	18,565	18,797	0	37362	63	24
నల్లగొండ	కేతేపల్లి	11	15136	15947	1	31084	55	11
నల్లగొండ	నకిరేకల్	9	13283	13558	2	26843	47	22
నల్లగొండ	నల్లగొండ	13	19166	20063	0	39229	67	32
నల్లగొండ	నార్కట్‌పల్లి	15	21508	22263	1	43772	83	31
నల్లగొండ	శాలిగౌరారం	13	19937	20448	3	40388	70	25
నల్లగొండ	తిప్పర్తి	9	13468	14222	0	27690	48	28
దేవరకొండ	చందంపేట	9	15768	14910	1	30679	64	30
దేవరకొండ	చింతపల్లి	14	22418	22633	3	45054	85	50
దేవరకొండ	దేవరకొండ	11	17909	17806	1	35716	65	41
దేవరకొండ	గుడిపల్లి	5	6066	6205	0	12271	24	13
దేవరకొండ	డిండి	13	20660	20863	2	41525	78	42
దేవరకొండ	గుర్రంపోడు	12	18947	19623	1	38571	74	38
దేవరకొండ	కొండమల్లేపల్లి	9	14992	14604	3	29599	53	30
దేవరకొండ	నేరేడుగొమ్ము	6	10304	9955	3	20262	45	21
దేవరకొండ	పీఏపల్లి	10	13848	13790	6	27644	51	33
మొత్తం	18	196	298048	302241	27	600316	1099	516

రెండో విడత పరిషత్‌లు (పోలింగ్‌తేదీ-27.10.2025)

డివిజన్	జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం	పోలింగ్ స్టేషన్లు	లోకేషన్లు
చండూరు	చండూరు	8	12137	12186	0	24323	43	19
చండూరు	గట్టుప్పల్	5	7832	7785	0	15617	27	7
చండూరు	మర్రిగూడ	10	15146	15639	0	30785	51	28
చండూరు	మునుగోడు	13	18990	19048	0	38038	69	29
చండూరు	నాంపల్లి	11	17886	18524	1	36411	68	33
మిర్యాలగూడ	అడవిదేవులపల్లి	5	7340	7334	0	14674	26	14
మిర్యాలగూడ	అనుముల	8	11588	12207	1	23796	45	28
మిర్యాలగూడ	దామరచర్ల	14	20179	20732	3	40914	79	35
మిర్యాలగూడ	మాడుగులపల్లి	10	14837	15686	0	30523	56	28
మిర్యాలగూడ	మిర్యాలగూడ	19	27130	28042	8	55180	99	46
మిర్యాలగూడ	నిడమనూరు	13	17516	18577	1	36094	65	31
మిర్యాలగూడ	పెద్దవూర	11	16921	17564	9	34494	62	37
మిర్యాలగూడ	తిరుమలగిరిసాగర్	11	17381	17690	4	35075	64	38
మిర్యాలగూడ	త్రిపురారం	12	17963	18732	3	36698	66	33
మిర్యాలగూడ	వేములపల్లి	7	9966	10602	0	20568	38	13
మొత్తం	15	157	232812	240348	30	473190	858	419

గిన్నీస్ రికార్డుపై హర్షం

చిట్యాల, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): చిట్యాలకు చెందిన సాహితీవేత్త, తెలుగు భాష సాంస్కృతికశాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ బతుకమ్మకు గిన్నీస్‌బుక్ రికార్డులోకి ఎక్కడం హర్షణీయమని సృజన సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య ప్రమోద సాహితీ సమితి అధ్యక్ష, కార్యదర్శులు కందిమల్ల కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ అన్నారు. నర్సింహారెడ్డిని అభినందించారు.

దుర్గాభవాని స్వాముల బైక్‌ర్యాలీ

నల్లగొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దుర్గాదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా దుర్గా భవానిమాత మాల ధరించిన స్వాములు మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పాత బస్తీలోని హనుమాన్ నగర్‌లో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసిన అనంతరం ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని సిమెంట్ రోడ్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, గడియారంసెంటర్ మీదుగా రామగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు శోభయమానంగా సాగింది.

మహిళా కార్మికులందరికీ పనికల్పించాలి


వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): భారత ఆహార సంస్థ గొల్లగూడ గోదాంలో పనిచేస్తున్న క్యాజువల్ మహిళా కార్మికులందరికీ పూర్తిస్థాయి పని కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఎఫ్‌సీఐ క్యాజువల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో భారత ఆహార సంస్థ జిల్లా జనరల్ మేనేజర్ సువిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 35 సంవత్సరాలుగా గోదాములో క్యాజువల్ మహిళా కూలీలుగా 40మంది పనిచేస్తున్నారన్నారు. రెండు బ్యాచ్‌లుగా నెలలో 13 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారన్నారు. అక్టోబరు 3వ తేదీ నుంచి కొత్త కాంట్రాక్టర్ వస్తున్న నేపథ్యంలో 40మంది కూలీలకు ప్రతిరోజూ పని కల్పించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో రవిందర్, జక్కల లింగమ్మ, ధనమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లాకు సన్మానం


వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

మర్రిగూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎంపికైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్రిగూడ సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండల పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల ఇన్‌చార్జి కన్వీనర్ బుర్ర శేఖర్, ఈదుల బిక్షంరెడ్డి, జక్కలి అంజయ్య, కోట్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

అక్షరాస్యత కోసమే ఓపెన్ స్కూళ్లు

శాలిగౌరారం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వందశాతం అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వం ఓపెన్ స్కూళ్లను ప్రారంభిస్తుందని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్)పై అవగాహన కల్పించారు. నిరక్షరాస్యులు, మధ్యలో చదువు మానేసిన వారు తిరిగి చదువుకోవాలని అడ్మిషన్ పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఈవో సైదులు, ఏపీఎం శంకర్ పాల్గొన్నారు.

తిప్పర్తి: ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి ఎంఈవో నర్సింహనాయక్ తెలిపారు. పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు, తదితర రంగాల వారికి పదోతరగతి తప్పనిసరి చేసినట్లు తెలిపారు.

చిట్యాలరూరల్: చదువు మధ్యలో వివిధ కారణాలతో ఆపిన వారు ఓపెన్‌స్కూల్ సొసైటీ ద్వారా విద్యార్హతలను పెంపొందించుకోవచ్చని మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 24.8
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 1 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.10 (294.8385)	5,61,884	5,81,919
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.40 (4.04)	8,050.35	5,734.34
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.814	5,92,610	5,69,340

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



ఎన్నికల సందడి షురూ

- రిజర్వేషన్ల జాబితాతో పోటీకి ఆశావహుల సన్నాహాలు
- జడ్పీ చైర్మన్ మొదలు వార్డుమెంబర్ వరకు 8,783 స్థానాలకు ఎన్నికలు

నల్లగొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థలకు నవంబరులో పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్ మొదలు వార్డు సభ్యుల వరకు మొత్తం 8,783 పదవులు భర్తీకానున్నాయి. అందులో 3,881 మంది మహిళలకు రిజర్వేషన్‌తో అవకాశం దక్కగా, జనరల్ స్థానాల్లోనూ మరికొందరు మహిళలు గెలిచే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. పోటీచేయాలనుకునే స్థానంలో రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన నాయకులు సన్నాహాలు చేస్తుంటే, అనుకూలంగా రానివారు పోటీఛాన్స్ కోల్పోయి నైరాశ్యంలో ఉన్నారు. వార్డుల రిజర్వేషన్లు, గ్రామపంచాయతీ సర్పంచ్‌ల రిజర్వేషన్లపై అధికారులు వాస్తవికతను మరచి అంకెల విన్యాసం చేశారని, తద్వారా ఓటర్లే లేని వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వడంతో ఆ స్థానాలకు పోటీ లేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. మహిళలకు సగం సీట్లు కేటాయించాల్సి ఉండగా, 2018 రిజర్వేషన్‌కు రొటేషన్ అవలంభించాల్సి రావడంతో ఈ దఫా 50శాతం కంటే కొంచెం తక్కువ సీట్లే దక్కాయి. 2018లో మహిళలకు ఇచ్చిన సీట్లను ఈసారి ఓపెన్ కేటగిరీకి ఇవ్వడంతో ఈ పరిస్థితి తలెత్తింది. షెడ్యూల్ విడుదలవడంతో సర్వత్రా ఇదే చర్చ సాగుతోంది.

రిజర్వేషన్లపై బీసీ, ఎస్సీ వర్గాల ఆందోళన

రిజర్వేషన్ల కేటాయింపుల్లో కొన్నిచోట్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని వీటిని తిరిగి పరిశీలించాలని ఎస్సీ, బీసీ వర్గాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా తండాలు, చిన్న పంచాయతీల్లో ఓటర్లేలేని సామాజికవర్గాలకు రిజర్వేషన్లు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దామరచర్ల మండలంలో ఏడు తండాలు, అడవిదేవులపల్లిలో ఒక తండా, మాడుగులపల్లి మండలంలో ఒక పంచాయతీలో ఓటర్లే లేని వర్గాలకు సర్పంచ్ పదవులు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అడవిదేవులపల్లి మండలంలో ఎస్సీ వర్గాలకు ఒక్క సర్పంచ్ పదవి కేటాయించకపోవడాన్ని పరిశీలించాలని నాయకులు కోరుతున్నారు. దామరచర్లలో బీసీ ఓటర్లేలేని తండాలో ఆ వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో రిజర్వేషన్ల వివరాలు ఇలా..

కేటగిరీ	ఎస్టీ		ఎస్సీ		బీసీ		జనరల్		మొత్తం	మొత్తం	మొత్తం
	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	మహిళ	జనరల్	
జడ్పీ చైర్మన్	1	-	-	-	-	-	-	-	1	-	1
సర్పంచ్	87	105	69	84	147	163	97	117	400	469	869
వార్డు సభ్యులు	675	758	518	763	1,177	1,461	929	1,213	3,299	4,195	7,494
జడ్పీటీసీలు	2	3	3	3	7	7	4	4	16	17	33
ఎంపీపీలు	2	3	3	3	7	7	4	4	16	17	33
ఎంపీటీసీలు	22	33	24	37	65	79	39	54	150	203	353
మొత్తం	789	902	617	890	1,403	1,717	1,073	1,392	3,881	4,901	8,783

తప్పులు దొర్లకుండా ఎన్నికలు నిర్వహించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి తప్పులు దొర్లకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన ఎన్నికల శిక్షణలో ఆమె మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. పీవో హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో పూర్తి వెలుగు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ సామగ్రిపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల విధులు కేటాయించని ఉద్యోగుల పూర్తి డాటాను తక్షణమే సమర్పించాలని డీఈవో, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పొరపాట్లకు తావివ్వవద్దని అన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు విధులకు సంబంధించిన చెక్ లిస్టును రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు 20శాతం ఉద్యోగులను రిజర్వులో ఉంచాలన్నారు. నామినేషన్ల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకంపై దృష్టిసారించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో వెంకయ్య, పాల్గొన్నారు.

ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హులే!

మోత్కూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు పోటీకి అర్హులా? కాదా? అనే చర్చ సాగుతోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల ఉన్నవారు పోటీకి అనర్హులనే నిబంధన ఉంది. 1995 తర్వాత ఈ నిబంధన అమలులోకి వచ్చింది. ఈ నిబంధన ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే పోటీకి అనర్హులు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నిబంధనను తొలగిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. గత ఏడాది డిసెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన వచ్చినా, ఆమోదించలేదు. పంచాయతీ రాజ్ చట్టంలోని రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు పిల్లల నిబంధన ఉన్న సెక్షన్ 21(3)ను మాత్రం సవరించలేదు. 1994 తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు పోటీకి అనర్హులనే నిబంధనను యథాతథంగా ఉంచింది. దీంతో ఈ సారి కూడా సర్పంచ్, వార్డు సభ్యుడు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఈ నిబంధనే అమలుకానుంది. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తేసినా తెలంగాణలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది.

ప్రతీ ఆయుధానికి శక్తి ఉంటుంది

ఎస్పీ శరత్‌చంద్ర పవార్


ఆయుధ పూజల్లో పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్ దంపతులు

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతీ ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వ దినోత్సవం అందరికీ సుఖసంతోషాలను కలిగించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయ దశమి అందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలన్నారు. అనంతరం ఎంటీ విభాగం వద్ద వాహన పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఎస్‌బీ సీఐ రాము, టూటౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్‌ఐలు సంతోష్, సూరపు నాయుడు, శ్రీను, హరిబాబు, ఆర్ఎస్ఐలు కల్యాణ్‌రాజ్, రాజీవ్, అఖిల్, సాయిరాం, సంతోష్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే బీఎల్‌ఆర్


నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులందరిపై ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో కనకదుర్గ నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వరాలిచ్చే అమ్మవారిని నిబద్ధతతో కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. పలు కాలనీల్లో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు పోటెత్తారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ, ఎడ్ల రమేష్, రమేష్‌నాయక్, పాల్గొన్నారు.

మిర్యాలగూడలోనే టైప్ పరీక్షలు నిర్వహించాలి

వేనేపల్లి పాండురంగారావు



మిర్యాలగూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడలోనే టైప్ నైపుణ్యతా పరీక్షలు నిర్వహించాలని మట్టిమనుషుల వేదిక వ్యవస్థాపక కన్వీనర్ వేనేపల్లి పాండురంగారావు అన్నారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ, 50 ఏళ్లుగా మిర్యాలగూడలోనే పేద, మధ్యతరగతి విద్యార్థులు టైప్ నైపుణ్య పరీక్షలు రాసేవారని అన్నారు. ప్రస్తుతం పరీక్షా కేంద్రాన్ని 50కి.మీ దూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి మార్చడం ద్వారా పేద అభ్యర్థులకు ఇబ్బందులు కల్పించడమేనని అన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలు, స్వార్థ రాజకీయ నేతల విధానాలతో మిర్యాలగూడ క్రమంగా ప్రాముఖ్యాన్ని కోల్పోతోందని అన్నారు. గతంలో లోక్‌సభ స్థానంగా ఉన్న మిర్యాలగూడ దాన్ని కోల్పోయిందన్నారు. జిల్లా హోదా దక్కకుండా పోయిందన్నారు. కొన్ని ప్రభుత్వశాఖల ముఖ్య విభాగాల కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణంలో 10 టైప్ ఇనిస్టిట్యూట్లు ఉన్నాయని, పరీక్షలను జిల్లా కేంద్రానికి మార్చితే 15కిలోల బరువున్న టైప్ యంత్రాన్ని తీసుకెళ్లి హాజరవడం ఇబ్బందికర విషయమన్నారు. పేద పిల్లల వ్యయభారాన్ని, వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని స్థానికంగానే టైప్ నైపుణ్యతా పరీక్షలు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జడ నవీన్, బూరుగు శ్రవణ్, ఉన్నారు.

సీసీఐ పత్తి కొనుగోళ్లు ఎప్పటినుంచో?

- నేటికీ పూర్తికాని టెండర్ల ప్రక్రియ
- అక్టోబరు మూడోవారం తరువాతే ప్రారంభమయ్యే అవకాశాలు
- కొన్ని చోట్ల ప్రారంభమైన పత్తి దిగుబడి
- కొనుగోళ్ల ఆలస్యంతో దళారులకే విక్రయిస్తున్న రైతులు



నల్లగొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. జూన్, జూలైలో వర్షాలు లేక ఆగస్టులో కురిసిన వర్షాలకు రైతులు 5.68లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. అయితే ఆలస్యంగా సాగు, సెప్టెంబరులో అడపాదడపా కురిసిన వర్షాలతో పత్తి చేలకు తెగుళ్లు సోకాయి. పత్తి ఎకరానికి 10 నుంచి 12క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కానీ, ప్రస్తుతం జిల్లాలో చీడపీడల కారణంగా దిగుబడులు గణనీయంగా తగ్గే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని చోట్ల పత్తితీత ప్రారంభమైంది. అయితే నేటికీ సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలపై స్పష్టత లేదు.

ఈ సీజన్‌లో జిల్లాలో 5,68,778 ఎకరాల్లో రైతులు పత్తి సాగుచేశారు. ప్రస్తుతం కాయ నుంచి పత్తి పింజలు వచ్చే దశలో ఉంది. ఈ నేపథ్యంలో వర్షాల కారణంగా పత్తి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. దీనికితోడు పత్తికి తెగుళ్ల ఆశించడంతో దిగుబడులపై ప్రభావం పడింది. జిల్లాలో 57,23,951 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేయగా, అందులో కనీసం 50శాతం కూడా వచ్చేలా కనిపించడం లేదు.

మూడో వారం తరువాతే..

సీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్టోబరు మూడో వారం తరువాతే కొనుగోళ్లు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే సీసీఐ వాదన మరోలా ఉంది. ఈ సీజన్‌లో పత్తి కొనుగోళ్ల కోసం రెండుసార్లు టెండర్లు పిలిచినా జిల్లాలోని 24 జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు ఈ టెండర్లలో పాల్గొనలేదనేది సీసీఐ వాదన. గతంలో అమలు చేసిన విధానాన్నే ఈసారి కూడా కొనసాగించాలని కాటన్ మిల్లర్లతో పాటు ట్రేడర్ల సంక్షేమ సంఘం కోరుతుంది. ఎల్-1, ఎల్-2 అలాట్‌మెంట్‌లు, రికవరీ శాతం, జోన్‌ల వారీగా శాతం, స్లాట్ బుకింగ్, ఏరియా మ్యాపింగ్ వంటి అంశాలపై అభ్యంతరాలు వ్యక్తమైనట్టు సమాచారం. పత్తి రైతులకు మద్దతు ధర కనీసం

మిగతా 8వ పేజీలో...

24 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం మార్కెటింగ్ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కొన్నేళ్లుగా ఈ విధానం కొనసాగుతుండగా, సీసీఐ మాత్రం ప్రతీసారి ఆలస్యంగానే రంగంలోకి దిగుతోంది. దేవరకొండ పరిధిలో ఐదు జిన్నింగ్ మిల్లులు ఉండగా, నల్లగొండలో రెండు, నకిరేకల్ పరిధిలో మూడు, చిట్యాలలో రెండు, చండూరు పరిధిలో నాలుగు, మాల్ వెంకటేశ్వర్‌నగర్ పరిధిలో ఏడు జిన్నింగ్ మిల్లులు, శాలిగౌరారంలో ఒక జిన్నింగ్ మిల్లు ఉంది. అయితే ఈసారి కొనుగోళ్ల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు ఇంకా జరగలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 1 నుంచే పత్తి కొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అయితే ఇప్పట్లో కొనుగోళ్ల ప్రక్రియ జరిగేలా కానరావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ఇప్పటి వరకు కేంద్ర నుంచి స్పందన రాలేదు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. పండుగలు, వేడుకలు నిర్వహించుకునే సందర్భాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తులను దూరంగా ఉంచాలన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఆకులు, పూలు, వనరులతోనే ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. విజయదశమీ ఉత్సవాలు, శమీ పూజలు నిర్వహించే ప్రాంతాల్లో పరిశుభ్ర వాతావరణం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పుట్టల దినేష్



వేములపల్లి, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): బీఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వేములపల్లి మండలకేంద్రానికి చెందిన పుట్టల దినేష్ నియామకయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం, శేఖర్, రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య, దయానంద్, రామచంద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

దుర్గాదేవిగా అమ్మవారు



పెద్దవూర : పెద్దగూడెంలో అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

హాలియా, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): హాలియా మున్సిపాలిటీలో ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకారణలో దర్శనమిచ్చారు. హాలియా బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద అనుముల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హాలియా స్వయంభూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి వద్ద నిత్య చండీ హోమం నిర్వహించి అనంతరం కుకుడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం కుమారుడు కుకుడాల సాయిప్రకాష్ మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో చవ్వాకుల రాజు, వడ్డె సతీష్‌రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, వర్కాల సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, ప్రభాకర్, నవీన్, సైదులు పాల్గొన్నారు.

వేములపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పెద్దవూర: దేవి నవరాత్రుల సందర్భంగా మండలంలోని పెద్దగూడెంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి మంగళవారం బోనాలు సమర్పించారు. నవరాత్రుల సందర్భంగా సుమారు 50 మంది భవాని మాలలు స్వీకరించారు. అమ్మవారిని రోజుకు ఒక అవతరాంలో అలంకరిస్తూ ఆదివారం కుంకుమార్చన, సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సాంప్రదాయబద్ధంగా చీరసారెలతో పాటు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పురోహితులు శిరసనగుండ్ల రాజశేఖర్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు.



హాలియా: పూజల్లో పాల్గొన్న భక్తులు

సీసీఐ పత్తి కొనుగోళ్లు ఎప్పటినుంచో?

(5వ పేజీ తరువాయి)

క్వింటాకు రూ.8,110 చొప్పున ఇస్తే రైతులకు కొంత మేర ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్ ధర క్వింటాళకు రూ.1,410 తక్కువగా ఉంది. పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలంటే సీసీఐతో పాటు మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. తేమశాతం, తూకం, ధరల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి. అందుకు అధికారులు, ఏఎంసీలు నిరంతరం పర్యవేక్షించేందుకు కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రైతులు ఫిర్యాదు చేసేందుకు త్వరలో ట్రోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో తేనున్నారు. సీసీఐ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు రోజువారీగా క్రయవిక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్‌లో కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీసీఐ ఇప్పట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించే అవకాశం లేకపోవడంతో రైతులు పత్తిని దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

అక్టోబరు 21 తర్వాతే పత్తి కొనుగోళ్లు

జిల్లాలో పత్తి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నాం. అక్టోబరు 21 తరువాతనే పత్తి కొనుగోళ్లు జరిగే అవకాశాలు ఉన్నాయి. పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టడంతో పాటు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఆయా మిల్లుల్లో సీసీఐ కొనుగోళ్లను చేపట్టనుంది.

● ఛాయదేవి, ఏడీఎం.

దేశభక్తిని పెంపొదించుకోవాలి

హాలియా,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): దేశ భక్తిని పెంపొదిస్తూ సమాజ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ విశేషంగా కృషి చేస్తుందని నల్లగొండ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, నీటి పారుదల శాఖ డీఈఈ నల్లగొండ ఆంజనేయులు అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాత్రి హాలియాలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ సమాజంలో మార్పు కోసం ఐదు విషయాలపై దృష్టి పెట్టి పని చేస్తుందని కుటుంబ విలువలు, సామాజిక సమరస్యత, స్వదేశీ, పర్యావరణం, పౌర విధులు గురించి ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తుందన్నారు. అస్పృష్టత లేని సమాజం, ప్లాస్టిక్ రహిత, విదేశీ ఉత్పత్తుల వాడకం, రాజ్యాంగ విలువల కోసం పని చేస్తుందన్నారు. సంఘ సేవకులు యూనిఫాం ధరించి పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన ఆయుధ పూజ, అమ్మవారి పూజలో పాల్గొని మాట్లాడుతూ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ సంఘ చలాక్ గార్లపాటి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాక్షులు మేడేపల్లి మోహన్‌రావు, బందిలి పెదసైదులు, చీదళ్ల లింగయ్య, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): అనుముల మండలంలోని నిరక్ష్యరాస్యులు, చదువులు మధ్యలో ఆపివేసిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో చేరి పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుకోవచ్చని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. మంగవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కరపత్రాలను ఆవిష్కరించారు. పదో తరగతి, ఇంటర్ సర్టిఫికెట్లు పొందుతూ చిరుద్యోగులు ప్రమోషన్లు పొందవచ్చని, ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్‌గా పొందిన సర్టిఫికెట్లతో సమామనమన్నారు. 10వ తరగతిలో చేరడానికి కనీస వయస్సు 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్‌లో చేరుటకు కనీస వయస్సు 15 సంవత్సరాలు అని ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని తెలిపారు. పదవ తరగతికి 1500, ఇంటర్మీడియట్‌కు 2వేల రూపాయల ఫీజు ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు సెల్: 7993354853 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషన్ రామదుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, ఏపీఎం లక్ష్మీనారాయణ, ప్రదానోపాధ్యాయులు దాస వెంకన్న, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిషత్ ఎన్నికల మొదటివిడత (పోలింగ్‌తేదీ- 23.10.2025)

డివిజన్	జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం	పోలింగ్ స్టేషన్లు	లొకేషన్లు
నల్లగొండ	చిట్యాల	12	17,760	17975	0	35,735	60	12
నల్లగొండ	కనగల్లు	12	18313	18579	0	36892	67	33
నల్లగొండ	కట్టంగూరు	13	18,565	18,797	0	37362	63	24
నల్లగొండ	కేతేపల్లి	11	15136	15947	1	31084	55	11
నల్లగొండ	నకిరేకల్	9	13283	13558	2	26843	47	22
నల్లగొండ	నల్లగొండ	13	19166	20063	0	39229	67	32
నల్లగొండ	నార్కట్‌పల్లి	15	21508	22263	1	43772	83	31
నల్లగొండ	శాలిగౌరారం	13	19937	20448	3	40388	70	25
నల్లగొండ	తిప్పర్తి	9	13468	14222	0	27690	48	28
దేవరకొండ	చందంపేట	9	15768	14910	1	30679	64	30
దేవరకొండ	చింతపల్లి	14	22418	22633	3	45054	85	50
దేవరకొండ	దేవరకొండ	11	17909	17806	1	35716	65	41
దేవరకొండ	గుడిపల్లి	5	6066	6205	0	12271	24	13
దేవరకొండ	డిండి	13	20660	20863	2	41525	78	42
దేవరకొండ	గుర్రంపోడు	12	18947	19623	1	38571	74	38
దేవరకొండ	కొండమల్లేపల్లి	9	14992	14604	3	29599	53	30
దేవరకొండ	నేరేడుగొమ్ము	6	10304	9955	3	20262	45	21
దేవరకొండ	పీఏపల్లి	10	13848	13790	6	27644	51	33
మొత్తం	18	196	298048	302241	27	600316	1099	516

రెండో విడత పరిషత్‌లు (పోలింగ్‌తేదీ-27.10.2025)

డివిజన్	జడ్పీటీసీ స్థానం	ఎంపీటీసీ స్థానాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం	పోలింగ్ స్టేషన్లు	లొకేషన్లు
చండూరు	చండూరు	8	12137	12186	0	24323	43	19
చండూరు	గట్టుప్పల్	5	7832	7785	0	15617	27	7
చండూరు	మర్రిగూడ	10	15146	15639	0	30785	51	28
చండూరు	మునుగోడు	13	18990	19048	0	38038	69	29
చండూరు	నాంపల్లి	11	17886	18524	1	36411	68	33
మిర్యాలగూడ	అడవిదేవులపల్లి	5	7340	7334	0	14674	26	14
మిర్యాలగూడ	అనుముల	8	11588	12207	1	23796	45	28
మిర్యాలగూడ	దామరచర్ల	14	20179	20732	3	40914	79	35
మిర్యాలగూడ	మాడుగులపల్లి	10	14837	15686	0	30523	56	28
మిర్యాలగూడ	మిర్యాలగూడ	19	27130	28042	8	55180	99	46
మిర్యాలగూడ	నిడమనూరు	13	17516	18577	1	36094	65	31
మిర్యాలగూడ	పెద్దవూర	11	16921	17564	9	34494	62	37
మిర్యాలగూడ	తిరుమలగిరిసాగర్	11	17381	17690	4	35075	64	38
మిర్యాలగూడ	త్రిపురారం	12	17963	18732	3	36698	66	33
మిర్యాలగూడ	వేములపల్లి	7	9966	10602	0	20568	38	13
మొత్తం	15	157	232812	240348	30	473190	858	419

ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలని మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య అన్నారు. మంగళవారం ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. బ్యాలెట్ బాక్స్‌లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాఘవరావు, సహాయ ఎన్నికల అధికారి శేషగిరి శర్మ, తహసీల్దార్ సురేష్, ఎంఈవో బాలు, సైదిరెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్, పాల్గొన్నారు.

పెద్దవూర: గ్రామపంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలో ప్రిసీడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నిక సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో తరి రాము, ఎంపీవో, మాస్టర్ ట్రైనర్లు ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను ఎస్సీలకు కేటాయించాలి'

పెద్దవూర, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దవూర జడ్పీటీసీ స్థానం, లేదా ఎంపీపీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలని ఎస్సీ వర్గాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో ఉమాదేవికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా పెద్దవూర జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవూర మండలంలో ఎస్సీ జనాభా అధికంగా ఉన్నప్పటికీ రొటేషన్ పద్ధతిలో కూడా ఎస్సీలకు కేటాయించలేదన్నారు. బీసీలకు మూడుసార్లు, ఎస్టీలకు మూడుసార్లు, జనరల్‌కు నాలుగుసార్లు కేటాయించారన్నారు. ఇప్పటికైనా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల జడ్పీటీసీ లేదా ఎంపీపీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గాల నాయకులు పి. కృష్ణారావు, నాగరాజు, రామలింగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పీతిపాత్రమైన పండుగ బతుకమ్మ

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): మహిళలకు పీతిపాత్రమైన పండుగ బతుకమ్మ పండుగని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి అన్నారు. ఆర్టీసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో డిపోలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రంగువర్ణాల పూలతో పేర్చిన బతుకమ్మలతో గౌరీదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆచారాలు, సంప్రదాయాలు మిళితమైన పండుగ బతుకమ్మ పండుగన్నారు. డిపో మేనేజర్ రామ్మోహనరెడ్డి ప్రయాణికులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మీ, మమత, అచ్చాలు, పార్వతమ్మ, చంద్రకళ, విజయవాణి, సరస్వతి, నారాయణమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మలు తీసుకొస్తున్న ఆర్టీసీ మహిళా ఉద్యోగులు